# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | గురువారం 30-01-2025 | సంపుటి : 06 | సంచిక : 259 | పేజీలు : 8 | వెల : రూ 3-00


## ఎపి, తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

ఢిల్లీ: తెలంగాణ, ఎపిలో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు, ఎపిలోనూ మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. తెలంగాణలో ఒక గ్రాడ్యుయేట్, 2 టీచర్ స్థానాలు, ఎపిలో ఒక టీచర్, 2 గ్రాడ్యు యేట్ స్థానాలకు ఎన్నికలు ఇసి నిర్వహించనుంది. ఈ ఎన్నికలకు సంబంధించి ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడదలకానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించడంతో మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఇసి వెల్లడించింది.


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్,B.A:L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787


## 'ఫిబ్రవరి 5న ఆప్ పోతుంది.. బీజేపీ వస్తుంది'..


### ఢిల్లీలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ ఢిల్లీ లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. బుధవారం ఘోండా నియోజకవర్గం లో బీజేపీ శ్రేణులు ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ప్రసంగించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే విజయమని చెప్పారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఆప్ సర్కారు పోయి, బీజేపీ సర్కారు వస్తుందని జోస్యం చెప్పారు. ఈ మాట తాను మాత్రమే చెప్పడం లేదని యావత్ ఢిల్లీ ప్రజలంతా అదే అంటున్నారని అన్నారు. ఢిల్లీ ప్రజలు ఇంటింటికి నల్లా నీళ్లు కావాలని, ట్యాంకర్ మాఫియా నుంచి విముక్తి కల్పించాలని కోరుకుంటున్నారని ప్రధాని చెప్పారు. గత 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీ వారి ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ఆప్ అబద్ధపు హామీలను ఇప్పుడు ఢిల్లీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వారంతా డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఈ సభకు హాజరైన జన సంఖ్యే చెబుతోందని అన్నారు. ఢిల్లీ బీజేపీ విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రధాని మెచ్చుకున్నారు. అన్నివర్గాలకుసంక్షేమ ఫలాలు అందించేలా మ్యానిఫెస్టో ఉన్నదని అన్నారు. 21వ శతాబ్దంలో ఢిల్లీని కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు, ఆప్ 11 ఏళ్లు పాలించాయని.. అయినా ఢిల్లీ ప్రజల బతుకుల్లో చెప్పుకోదగ్గ మార్పులు రాలేదని ప్రధాని మోదీ విమర్శించారు. నిత్యం ట్రాఫిక్ జామ్‌లు, పేలవమైన మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ, కాలుష్యం, మురుగునీరు తదితర సమస్యలుఢిల్లీప్రజలను వేధిస్తున్నాయని అన్నారు. కాగా దాదాపు 27 ఏళ్లుగాఢిల్లీలో అధికారానికి దూరమైన బీజేపీ.. రావాలని పట్టుదలగా ఉన్నది. అదే సమయంలో కాంగ్రెస్ కూడా పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు ప్రయత్నిస్తోంది. మళ్లీ అధికారం తమదేనని ఆప్ కూడా ధీమాతో ఉంది.


## వాట్సాప్ ఉంటే చాలు.. మీ ఫోన్‌లోనే ప్రభుత్వం

అమరావతి, జనవరి 29: ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిట తీసుకు వచ్చేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా వాట్సాప్ గవర్నెన్స్ సేవలను గురువారం నుంచి ఏపీ ప్రభుత్వం ప్రారంభించనుంది. దీంతో దేశంలోనే తొలి సారిగా వాట్సాప్ గవర్నెన్సు ద్వారా పౌర సేవలను ఏపీ ప్రభుత్వం అందించినట్లు అవుతోంది. తొలి విడతలో 161 సేవలను వాట్సాప్ ద్వారా పౌర సేవల్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ క్రమంలో ఉండవల్లిలో ప్రజాదర్బార్‌లో ఈ వాట్సాప్ గవర్నెన్సు సేవల్ని ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రినారాలోకేష్ ప్రారంభించనున్నారు. అందులోభాగంగా దేవాదాయ శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, రెవెన్యూ ,అన్నా క్యాంటీన్, సీఎంఆర్‌ఎఫ్, మున్సిపల్ శాఖలలోని సేవలను వాట్సప్ ద్వారా పొందవచ్చు. అలాగే పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని గతంలో ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించిన సంగతి తెలిసిందే. 2024 అక్టోబరు 22వ తేదీ..వాట్సాప్ ద్వారాఈ పౌర సేవలు అందించేందుకు మెటా సంస్థతో చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం చేసుకొన్న విషయం విధితమే. వేగంగా పౌరసేవలు అందించటంతోపాటు పారదర్శకత,



జవాబుదారీతనంలో భాగంగా ఈ వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చింది ప్రభుత్వం. అలాగేసమాచార గోప్యతతోపాటు వేగంగా సేవలందించేందుకు జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాట్సాప్ గవర్నెన్స్‌ను వినియోగించనున్నారు. అదేవిధంగాదేవాదాయశాఖలోని ప్రముఖ దేవాలయాల్లో దర్శనాల టికెట్లు, గదుల బుకింగ్, డోనేషన్ల సేవల్ని అందించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించిన విషయం విధితమే. రెవెన్యూ శాఖలో దరఖాస్తుల స్టేట్స్ ల్యాండ్ రికార్డులతోపాటు ఇతర ముఖ్యమైన సర్టిఫికెట్లు సైతం పౌర సేవల్లో భాగంగా జారీ చేయాలని నిర్ణయం. ఇక మున్సిపల్ శాఖలో ఆస్తి పన్ను చెల్లింపులు, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు జారీ చేయాలని నిర్ణయించాయి.

## ఈనెల 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు..



ఈనెల 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పార్లమెంటు సమావేశాలను ప్రారంభించిన అనంతరం ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. సమావేశాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రేపు ఉదయం 11.30 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ నేతృత్వంలో ఈ అఖిలపక్ష భేటీ జరగనుంది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే పలు బిల్లులు, చర్చించాల్సిన అంశాలపై అఖిలపక్ష సమవేశంలో కేంద్రం చర్చించనున్నారు. బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని మంత్రి రాజ్ నాథ్ సింగ్.. అఖిలపక్షాన్ని కోరనుంది

## నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్‌కు కేంద్రం ఆమోదం..

### వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ: నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టుల కేంద్రం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 16,300 కోట్లతో నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం ప్రకటించారు. కీలక ఖనిజాల అంశంలో స్వావలంభన సాధించే దిశగా అడుగులు వేస్తూ.. కీలక ఖనిజాల దిగుమతిని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. కీలక ఖనిజాల ఉత్పత్తికి త్వరగా అనుమతులు ఇస్తామని కేంద్రం తెలిపింది. ఖనిజాలు వెలికి తీసే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఖనిజాల కోసం అన్వేషణ, కొత్త బ్లాక్‌లను కొనుగోలు చేయడం, క్లిష్టమైన ఖనిజ మైనింగ్ ప్రాజెక్టుల కోసం ఫాస్ట్‌ట్రాక్ ఆమోద ప్రక్రియను రూపొందించడం తదితర లక్ష్యాలను ఈ మిషన్ పర్యవేక్షించనున్నది. మిషన్ అన్వేషణకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తుంది. అధిక భారం, టైలింగ్ నుంచి ఈ ఖనిజాల పునరుద్ధరణ మిషన్ ప్రోత్సహిస్తుంది. పీఎస్‌యూలు, ప్రైవేటు రంగ సంస్థలను విదేశాల్లో కీలకమైన ఖనిజ ఆస్తులను పొందేలా ప్రోత్సహించడం, వనరులు అధికంగా ఉన్న దేశాల్లో వాణిజ్యాన్ని పెంచడం ఈ మిషన్ లక్ష్యమని కేంద్రం పేర్కొంది.



భారతదేశంలో కీలకమైన ఖనిజాల నిల్వను అభివృద్ధి చేయాలని కూడా మిషన్ యోచిస్తోంది. ఈ సందర్భంగా కేంద్రం ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ ప్రోగ్రామ్ కింద ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు (రాఓఅూ) ఇథనాల్ కొనుగోలు చేసే విధానానికి సైతం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇథనాల్ స్లపయ్ ఇయర్ 2024-25 కోసం ప్రభుత్వ రంగ ఓఎంసీఎస్ సరఫరా కోసం ఇథనాల్ ధరలను సవరించింది. నవంబర్ ఒకటి నుంచి ప్రారంభమయ్యే ఇథనాల్ సప్లయ్ ఇయర్ 2024-25 కోసం ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీల (రాఓఅ లు) కోసం ఇథనాల్ సేకరణ ధరను సవరించడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ ప్రోగ్రామ్ కింద 2024 నుంచి 31 అక్టోబర్ 2025 వరకు.. 2024-25 ఇథనాల్ సప్లయ్ ఇయర్ (1 నవంబర్ 2024 నుంచి 31 అక్టోబర్ 2025 వరకు) వరకు సీ కేటగిరి హెవీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేయబడిన ఇథనాల్ ఎక్స్-మిల్ ధరను లీటరుకు రూ. 56.28 నుండి రూ. 57.97కి పెంచడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇథనాల్ సరఫరాదారులకు ధరల స్థిరత్వం తీసుకురావడం, లాభదాయకమైన మార్గడంతో పాటు ముడి చమురు దిగుమతలను ఆధారపడటాన్ని తగ్గించాలని ప్రభుత్వం భావిస్తున్నది. విదేశీ మారకంలో ఆదా చేయడంతో పాటు పర్యావరణానికి ప్రయోజనం అందించడంలో సహాయపడుతుంది. చెరకు రైతుల ప్రయోజనాల దృష్ట్యా గతంలో మాదిరిగానే జీఎస్టీ, రవాణా చార్జీలు వేర్వేరుగా చెల్లించాల్సి ఉంటుంది.

## మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా


--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29-జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ మంద జావలి అల్ఫోన్సా, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరిధిలో డి అడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిజిహెచ్ సూపర్డెంట్, వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలోని 1957 పాఠశాలలు, 49




కళాశాలలు, 196 ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యాసంస్థల విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. . జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు . ఈ సమావేశంలో సెబ్ సూపర్డెంట్ రవికుమార్, నంద్యాల, ఆత్మకూర్ ఆర్డీవోలు విశ్వనాథ్, నాగజ్యోతి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

న్యూఢిల్లీ : ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు కొన్ని రోజులకు ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోను బుధవారం విడుదల చేసింది. రాజధానిలో అధికారంలోకి వచ్చినట్లయితే, కుల గణన నిర్వహిస్తామని, పూర్వాంచలీలకు ఒక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామన కాంగ్రెస్ వాగ్దానం చేసింది. 2013లో ఆప్ చేతిలో అధికార చ్యుతి పొందిన కాంగ్రెస్ మహిళలకు నెలకు రూ. 2500 గ్రాంట్ ఇస్తామని, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని, రూ. 500 ధరకు ఎల్‌పిజి సిలిండర్లు సమకూరుస్తామని కూడా వాగ్దానం చేసింది. పార్టీ గ్యారంటీల్లో రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం, ఉచిత రేషన్ కిట్లు పంపిణీ కూడా ఉన్నాయి. మేనిఫెస్టోను 22 ప్రధాన దృష్టి రంగాలుగా విభజించడమైంది. ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ మేనిఫెస్టోను విడుదల చేశారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్ల ఇన్‌చార్జి జైరామ్ రమేష్ ఆయన వెంట ఉన్నారు. విద్యాధిక నిరుద్యోగ యువతకు ఒక సంవత్సరానికి నెలకు రూ. 8500 ఆర్థిక సహాయాన్ని కూడా మేనిఫెస్టో వాగ్దానం చేస్తోంది. రూ. 5 ధరకు భోజనం సరఫరా చేసే 100 ఇందిరా క్యాంటీన్లను నగర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని కూడా పార్టీ ప్రతిపాదించింది. కాలుష్యం విషయంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని, ఆప్ నాయకత్వంలోని ఢిల్లీ ప్రభుత్వాన్ని జైరామ్ రమేష్ తూర్పారబట్టారు. సంక్షోభం పరిష్కారంలో అవి విఫలమయ్యాయని రమేష్ ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఫలితాలను 8న ప్రకటిస్తారు.



# సంపాదకీయం


గురువారం 30-01-2025

## ఇండియా... ఇప్పుడు సూపర్ పవర్

భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే అగ్రరాజ్యాంగా ఎదుగుతోంది. దీంతో పాటే.. భారత రక్షణ సామర్థ్యాలు కూడా భారీగా పెరుగుతున్నాయి. భారత్ అమ్ములపొదిలో కొత్త కొత్త ఆయుధాలు వచ్చి చేరుతున్నాయి. ముఖ్యంగా, ఆత్మనిర్భర్ భారత్ తన సొంత టెక్నాలజీతో ప్రపంచం ఉలిక్కిపడే ఆయుధాలను తయారు చేస్తోంది. ఇందులో భాగంగానే.. ఈ రిపబ్లిక్ డే పెరెడ్‌లో రెండు కీలక ఆయుధాలను దేశానికి పరిచయం చేయబోతున్నారు. శత్రు దేశాల వెన్నులో వణుకుపుట్టించే ఈ క్షిపణులు 75 ఏళ్ల గణతంత్ర దినోత్సవ వేడుకలో మరింత ప్రత్యేకంగా నిలిచాయిభారత్ అంటేనే ఇప్పుడు ప్రపంచమంతా అలెర్ట్ అవుతోంది. అంతర్జాతీయంగా భారతదేశ పరపతి అగ్రదేశాలకు దాదాపు సమానమయ్యింది. ముఖ్యంగా, రక్షణ రంగంలో భారత్ తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపిస్తోంది. "ఎప్పుడొచ్చామన్నది కాదు.. బుల్లెట్ దిగిందా.. లేదా" అనే లెవల్లో? ఒకప్పుడు, కాస్త వీక్‌గా ఉన్న భారత రక్షణ రంగం? ఇప్పుడు సగర్వంగా ఛాతి చూపి నిలుస్తోంది. జబ్బ చరిచి కమాన్ అనే స్థాయికి వెళ్లింది. బంగ్లాదేశ్ లాంటి తోక ఊపుళ్లకే కాదు.. ఆగర్భ శత్రువు పాకిస్తాన్‌తో పాటు.. చారిత్రక ఎనిమీ చైనాలకు కూడా చెమటలు పట్టించేంతగా భారత్ రక్షణ సామర్థ్యం పెరిగింది.ఇప్పుడు, అగ్ర రాజ్యాలను సైతం కించింతైనా కేర్ చేయని స్థాయిలో భారత్ త్రివధ దళాలు బలం పుంజుకున్నాయి. ఒకప్పుడు, దిగుమతులపై ఆధారపడిన భారత్ రక్షణ రంగం.. 75 ఏళ్ల గణతంత్రం జరుపుకునే నాటికి ప్రపంచానికి సరికొత్త ఆయుధాలను పరిచయం చేస్తోంది. ఫ్రాన్స్ లాంటి అగ్రదేశాలు కూడా భారత్ ఆయుధాలపై ఆసక్తి చూపుతున్నాయి. దటీజ్ భారత్ అనే విధంగా భారతదేశం తన వెపనరీని అభివృద్ధి చేసుకుంది. అందులో, సరికొత్తగా రెండు కీలకమైన ఆయుధాలను ఈ రిపబ్లిక్ డేలో ప్రదర్శిస్తున్నారు. శత్రుదేశాల కుతంత్రాలను ధీటుగా ఎదుర్కోవాలంటే రక్షణ రంగంలో మెరుగైన ఆయుధ సంపత్తి అవసరం. అందుకే భారత్ కొన్నేళ్లుగా దీనిపై దృష్టి సారించింది. అనేక స్వదేశీ ఆయుధాలను సిద్ధం కూడా చేసింది. అందులో అత్యంత ముఖ్యమైంది పినాక. భారత భూభాగంపై కన్నేసిన చైనాకు షాకిచ్చే విధంగా భారత తన సొంత టెక్నలజీతో ఈ కొత్త వెపన్‌ను తయారుచేసింది. ఇటీవల కాలంలో అభివృద్ధి చేసిన ఈ పినాక ఎంకే-1ను భారత్ ఈ గణతంత్ర దినోత్సవంలో ప్రదర్శించనుంది. భారీ లక్ష్యాలను సైతం ఛేదించగల పినాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్, ప్రత్యర్థి తేరుకునేలోపే టార్గెట్‌ను బూడిదగా మార్చేస్తుంది.సాయుధ బలగాల కార్యచరణ సంసిద్ధతను మెరుగుపరచడంలో భాగంగా.. చైనా, పాకిస్తాన్ సరిహద్దుల్లో పినాక రెజిమెంట్‌లను మొహరిస్తున్నారు. పినాక మార్క్-1 కు 45 కి.మీ., మార్క్-2 కు 65 కి.మీ. పరిధి ఉంది. పినాక వ్యవస్థ 44 సెకండ్లలో 12 హై ఎక్స్‌ప్లోజివ్ రాకెట్లను పేల్చగలదు. ఈ వ్యవస్థ తేలిగ్గా రవాణా చెయ్యగలిగేలా, టాటా ట్రక్కుపై మోహరించి ఉంటుంది. ఇది మొదట కార్గిల్ యుద్ధంలో పాల్గొంది. పర్వతాలపై ఉన్న శత్రు దళాలను విజయవంతంగా నిర్వీర్యం చేసింది. తర్వాత, దీన్ని భారత సైన్యంలో పెద్ద సంఖ్యలో చేర్చుకున్నారు. 2014 నాటికి, ఏటా 5,000 పినాక రాకెట్లు ఉత్పత్తిలో ఉన్నాయి. ఎక్కువ పరిధి, అధిక కచ్చితత్వం కలిగిన మెరుగైన పినాక అభివృద్ధి దశలో ఉంది. ఈ పినాక వ్యవస్థ ధర రూ.2.3 కోట్లు. పినాక ఒక సంపూర్ణ రాకెట్ వ్యవస్థ. ఒక్కో పినాక బ్యాటరీలో? ఒక్కో దానిలో 12 రాకెట్లు కలిగిన 6 లాంచరు వాహనాలు, 3 రాకెట్ సరఫరా వాహనాలు, ఫైర్ కంట్రోల్ కంప్యూటర్ ఉన్న 2 కమాండ్ పోస్ట్ వాహనాలు ఉంటాయి. ఇందులో ఒక డిజికోరా మెట్ రాడార్ వ్యవస్థ కూడా ఉంటుంది. 6 లాంచర్లు కలిగిన ఈ బ్యాటరీ.. 1000 మీ విస్తీర్ణంలోని ప్రాంతాన్ని నిర్వీర్యం చెయ్యగల సార్థ్యంతో పనిచేస్తుంది. ఇలాంటి, 72 రాకెట్లు కలిగిన బ్యాటరీని సైన్యం మోహరిస్తుంది.ఈ రాకెట్లన్నిటినీ 44 సెకండ్లలో పేల్చొచ్చు. ఇక, ప్రస్తుత ప్రపంచ ఉద్రిక్తతల మధ్య చాలా దేశాలు మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్ల పట్ల ఆసక్తిని కనబరుస్తున్న తరుణంలో.. పినాక రాకెట్‌ను ఆర్మేనియాకు కూడా సరఫరా చేయడం ప్రారంభించింది. అత్యంత శక్తివంతమైన ఈ స్వదేశీ పినాక రాకెట్‌పై ఇటీవల ఆగ్నేయాసియా, యూరప్‌లోని అనేక దేశాలు కూడా ఆసక్తి చూపిస్తున్నాయి. అంతెందుకు, ప్రపంచంలోని అతి శక్తిమంతమైన దేశాల్లో ఒకటైన ఫ్రాన్స్? ఓ51 జలాంతర్గాములు, రాఫెల్ యుద్ధవిమానాలు, లుక్‌లెహ్ శతఘ్నుల వంటి అధునాతన ఆయుధ వ్యవస్థలు ఉన్నప్పటికీ?భారత్‌కు చెందిన పినాకను కావాలనుకుంటోంది. ఇందులో భాగంగా, గతేడాది నవంబర్ నుండి ఫ్రెంచ్ ఆర్మీ అధికారులు భారత్‌తో చర్చలు జరుపుతున్నారు.ఇక, మరో అత్యద్భుతమైన ఆయుధాన్ని కూడా ఈ రిపబ్లిక్ డేలో భారత్ ప్రదర్శిస్తోంది. మొట్టమొదటిసారిగా పరేడ్‌లో ప్రళయ్ మిస్సైల్ కన్పించనుంది. ఇది శత్రువులకు సవాలుగా మారే అత్యాధునిక ఆయుధం. డీఆర్డీవో అభివృద్ధి చేసిన ఈ మిస్సైల్ భారత్ శక్తి సామర్థ్యాలకు ఓ మచ్చుతునక. సరిహద్దు రక్షణలో ప్రళయ్ మిస్సైల్ కీలకంగా మారుతుంది. చైనా, పాక్‌లకు చెక్ పెట్టాడానికి, ప్రత్యేకంగా ప్రళయ్‌ను ఎల్‌ఐసీ, ఎల్‌ఓసీ వెంట మొహరించేందుకు రూపకల్పన జరిగింది.శత్రువుల ఇతర మిస్సైల్స్‌తో పోలిక ప్రళయ్ మిస్సైల్‌ను చైనాకు చెందిన డోంగ్ ఫెంగ్ 12, రష్యాకు చెందిన ఇస్కాండర్ మిస్సైల్‌కు సమానమని తెలుస్తోంది. ఈ మిస్సైల్ యుద్ధ మైదానంలో శత్రువులకు దీటైన సమాధానం చెబుతుంది. ప్రళయ్ మిస్సైల్ సాంకేతిక ప్రత్యేకతలు ఈ మిస్సైల్ 350 కిలో మీటర్ల నుండి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగలదు. అలాగే, 500 నుండి 1000 కిలోల వరకూ పేలోడ్ తీసుకెళ్లగలదు. లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

# ప్రభుత్వ పథకాల లబ్ధిని మరింత పెంచేలా కార్యచరణ

### డీ ఎఫ్ సి ఎస్ ఛైర్మన్ నవీన్ కుమార్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29- ప్రభుత్వ పథకాలు మరింత పెంచేలా కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు డీ ఎఫ్ సి ఎస్ ఛైర్మన్ నవీన కుమార్ పేర్కొన్నారు. బుధవారం మార్కెట్ ప్రసాద్ తో కలిసి నంద్యాల జిల్లా, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మత్స్యకారుల అభివృద్ధి, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, భవిష్యత్ కార్యాచరణ మొదలైన అంశాలపై వీరు విస్తృతంగా చర్చించారు. మత్స్యకారులకు మరిన్ని అవకాశాలను అందించేందుకు, ఆర్థికంగా స్థిరపడేలా చేయేందుకు, వారి జీవనోపాధిని మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో త్వరలో మత్స్యకారుల కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాల లబ్ధిని మరింతగా పెంచేలా కార్యాచరణ సిద్ధం చేయాలని బి.ఎస్. నవీన్ కుమార్ పేర్కొన్నారు. మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా అవగాహన కల్పించేందుకు సంబంధిత అధికారులతో కలిసి సమగ్ర ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో మత్స్యకార సంఘాల ప్రతినిధులు మార్కెట్ ప్రసాద్, మరియు సంబంధిత అధికారులు ప్రముఖులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమం తప్పదు...

### జర్నలిస్టుల నిరసనకు మద్దతు పలికిన బిఆర్ఎస్, బిజెపి, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు...

హుజురాబాద్: హుజురాబాద్ జర్నలిస్టుల ఇళ్ల సమస్యను పరిష్కరించకుంటే ప్రభుత్వంపై మరో ఉద్యమం తప్పదని వివిధ పార్టీ నాయకులతో పాటు ప్రజాసంఘాలు హెచ్చరించాయి. మా ఇల్లు మాకు కావాలంటూ హుజురాబాద్ జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రెస్ క్లబ్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తూ హుజూరాబాద్ లోని ప్రధాన వీధుల గుండా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అంబెడ్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. అంబేద్కర్ కూడలిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాకారులు ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టులు ఎంతో కష్టపడి సాధించుకున్న నివేషణ స్థలాలను కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తో పాటు మంత్రి పొన్న ప్రభాకర్ వెంటనే చొరవ చూపి వారికి పూర్తిస్థాయిలో ఇల్లు కట్టించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారికి అండగా ఉంటామని, వారితోపాటు కలిసి నిరసనలో పాల్గొంటామని అన్నారు. జర్నలిస్టుల సమస్యపై ప్రభుత్వం కాలయాపన చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కూడా చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టుల నిరసనకు బిఆర్ఎస్, బిజెపి వామపక్ష పార్టీలు సిపిఐ, సీపీఎం లతోపాటు ప్రజాసంఘాలు మద్దతు పలికాయి. ఈ నిరసన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్ లు కాయిత రాములు,నిమ్మటూరి సాయి కృష్ణ ,టీయు డబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు నంబి భరణి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సుద్ ,జిల్లా నాయకులు చిలుకమారి సత్యరాజ్, వేల్పుల సునీల్ కుమార్,బొడ్డు శ్రీనివాస్ తో పాటు సీనియర్ జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, మామిడి రవీందర్, అల్లి నరేందర్, మండల యాదగిరి, కామని రవీందర్ , పిల్లల సతీష్ ,గుడూరు కొండల్ రెడ్డి,సురుకంటి తిరుపతిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, బిఆర్ఎస్ నాయకుడు గందె శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు , ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, సందుపట్ల జనార్ధన్, పొడిశెట్టి వెంకటరాజం, మార్త రవీందర్ ,విష్ణు దాస్ గోపాలరావు, బత్తుల మనోజ్ తోపాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. శనిగరపు బాబ్జి కళాబృందం ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.

# వెలుగోడు రిజర్వాయర్‌లోకి ఐదు లక్షల చేప పిల్లలు

### డీ ఎఫ్ సీ ఎస్ ఛైర్మన్ బి. ఎస్ నవీన్ కుమార్




---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29-నంద్యాల జిల్లా, శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు రిజర్వాయర్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఐదు లక్షల చేప పిల్లలను విడుదల చేశామని. డీఎఫ్‌సీఎస్ చైర్మన్ బి.ఎస్. నవీన్ కుమార్ తెలిపారు , మండల ప్రెసిడెంట్ శేషి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . ఈ సందర్భంగా బి.ఎస్. నవీన్ కుమార్ మాట్లాడుతూ, "మత్స్యకారుల సంక్షేమం కోసం మన కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు . ఈ చేప పిల్లల విడుదల ద్వారా మత్స్యకారులకు స్థిరమైన ఆదాయం లభించేలా చూడడం మా లక్ష్యం అన్నారు . ప్రభుత్వ సహాయంతో మత్స్య పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం అని తెలిపారు కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, ఎఫ్‌డిఓలు భరత్లాల్ నాయక్, పామన్న, మత్స్యకార నాయకులు మార్కెట్ ప్రసాద్, రఘు స్వామి రెడ్డి, శంకర్ రెడ్డి, ఆంజనేయులు, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మత్స్యకారులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# లక్ష్యానికి అనుగుణంగా ఆయిల్ పాం సాగు చేపట్టాలి-మంత్రి తుమ్మల



హైదరాబాద్ జనవరి 29, ఆయిల్ పాం సాగులో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో ఉంచాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. నేడు సచివాలయంలో ఆయిల్ పాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రిగారు.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయిల్ పాం సాగు చేపట్టలన్నారు. ఈ సంవత్సరంలో 16,729 ఎకరాలలో ఆయిల్ పాం సాగు చేపట్టగా, మార్చిలోగా 19,271 ఎకరాలలో ఆయిల్ పాం సాగయ్యేటట్టు చర్యలు తీసుకొని, లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఆయిల్ పాం గెలల ధర కూడా పెరిగినందున రైతులను ఆయిల్ పాం సాగు వైపు ప్రోత్సహించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టలన్నారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట ఆయిల్ పాం ప్రాసెసింగ్ యూనిట్ జూన్ 1 కల్లా పూర్తి చేసి, ఆయిల్ పాం గెలల ప్రాసెసింగ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బీచ్ పల్లి, కల్లూరు గూడంలలో ప్రాసెసింగ్ ప్యాక్టరీల నిర్మాణానకి టెండర్ల ప్రక్రియ చేపట్టి, పనులు ప్రారంభించాలన్నారు. దీనివలన ఆయిల్ పాం సాగు చేపడుతున్న కొత్త జిల్లాలలో రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు, కొత్త రైతులు ముందకు రావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా సంస్థకు ప్రభుత్వం కేటాయించిన భూములను సంస్థ పేరు మీదకు మార్చుకొని, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్పోరేట్ సంస్థ మాదిరిగా పనిచేసేందుకు కార్పోరేట్ మోడల్లో వివిధ విభాగాలకు నిపుణత కలిగిన సిబ్బందిని నియమించుకునేట్టుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్, సిరిసిల్ల (సెస్)నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను రైతులకు మరియు పవర్ లూమ్ పరిశ్రమకు అందించాలని సెస్ అధికారులను మంత్రి గారు ఆదేశించారు. అదనంగా ట్రాన్స్ ఫార్మర్లను అందుబాటులో ఉంచుకొని, సమస్య వచ్చిన వెంటనే మార్చి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ నియమాల ప్రకారం సంస్థను నడిపించాలన్నారు. సంస్థ సిబ్బంది ప్రజాప్రతినిధులను కలుపుకొని వారి సూచనల మేరకు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.చేనేత జౌళి శాఖచేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్దంగా అమలు చేయాలన్నారు. ఈ పథకమును త్వరితగతిన అమలు చేయుటకు నేత కార్మికులకు అవగాహన కార్యక్రమములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మరమగ్గాల యూనిట్లకు 25 ఊఖ వరకు 50% విద్యుత్ సబ్సిడీ అమలు చేయాలని, యారన్ డిపో ద్వారా ఆసాములకు మాత్రమే నూలు పంపిణీ చేయాలని ఆదేశించినారు. ఆసాములకు నూలుకు అవసరమగు పెట్టుబడిని బ్యాంకుల ద్వారా అందజేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తద్వారా ఆసాములు ఇతరుల మీద ఆధారపడకుండా స్వయంగా నూలు కొనుగోలు చేయడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. యారన్ డిపో లో నూలు స్టాకులను పెంచి నూలు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఉ. రా. ఓబ. జౌనీ. 1, తేదీ: 18.03.2024 ప్రకారము ఏ ఏ శాఖలు ఇప్పటిదాకా తమకు కావాల్సిన వస్త్ర ఇండెట్లు టెస్కో కు సమర్పించడం లేదో ఆయా శాఖలు మీద చర్యలు తీసుకొనుటకు, చేనేత సహకార సంఘాలకు మరియు పవర్ లూమ్ సంఘాలకు టెస్కో ద్వారా చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు.

# అదనపు పని భారము తగ్గించాలని కలెక్టర్ కు వినతిపత్రం

### కె. పద్మావతి వార్డు హెల్త్ సెక్రటరీల వెల్ఫేర్ కమిటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29- ఆరోగ్య కార్యకర్తలకు అదనపు పనిభారం తగ్గించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా కు ఏపీ యునైటెడ్ విలేజ్ అండ్ వార్డు హెల్త్ సెక్రటరీల వెల్ఫేర్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు కె. పద్మావతి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన 124 జీవోను వెంటనే అమలు చేయాలన్నారు. ఇతర విభాగాల కు సంబంధించిన పనిని తమకు అప్పగించ వద్దు న్నారు . ఇతర విభాగాలలో పని చేయడం వల్ల ఆరోగ్య శాఖలో పనులను నిర్వహించలేకపోతున్నామని వాపోయారు . మున్సిపల్ యాప్ లో నుంచి మాకు మినహాయింపు ఇవ్వాలన్నారు. ఇతరత్రా పనులు చేయడం ద్వారా వైద్య ఆరోగ్య శాఖ పనులు కుంటుపడుతున్నాయని తెలిపారు. పని భారం వల్ల హెల్త్ సెక్రటరీలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఈ విషయాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ కి అలాగే ఛీఫ్ సెక్రటరీ కి దృష్టికి తీసుకెళ్లాగా ప్రభుత్వం వెంటనే స్పందించి 124 జీవోను విడుదల చేసిందన్నారు. జీవో లో ఉన్న సారాంశమును మున్సిపల్ కమిషనర్లు . ఎంపీడీవో లు అమలు చేయడం లేదన్నారు. మాది కాని పనిని కూడా మమ్మల్ని చేయమని వత్తిడి తెచ్చి మరీ సోకాజ్ నోటీసులు ఇచ్చి పనులు చేయించు కుంటున్నారని ఆవేదన వ్యక్తం




చేశారు. ఈ విషయాలన్నీ వినతిపత్రం లో పొందుపరిచామన్నారు. కలెక్టర్ గారు మాకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు

# ఏపీలో ఏం జరుగుతోంది

విజయవాడ, జనవరి 29,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకనే సంక్షేమ పథకాలను అమలు చేయలేదని చంద్రబాబు చెబుతున్నారు. రేపు జగన్ కూడా అలా అనరన్న గ్యారంటీ లేదు. చంద్రబాబు చెప్పినట్లు వరసగా అధికారం ఎవరికి ఇవ్వకపోయినా అభివృద్ధి పథకాలు ఆగిపోతాయి. అందులో ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేక రాజకీయాలున్నాయి. అందుకు రాజకీయ నేతలే కారణం. వ్యక్తిగత కక్షలతో ఏపీలో రాజకీయాలు చేసుకునే వారు ఎక్కువగా ఉన్నారు. ఇందులో ఎవరూ మరొకరికంటే తక్కువ కాదు. వైసీపీ అధికారంలో ఉండగా కమ్మ సామాజికవర్గం వారి ఆర్థిక మూలాలను చెరిపేయడానికి జగన్ ప్రయత్నించారు. అందులో నిజం లేకపోలేదు. ఎందుకంటే టీడీపీకి ఆర్థికంగా సాయం చేయగలిగిన వారిని ఆర్థికంగా లేవనివ్వకుండా కొట్టగలిగితే తాను ఎన్నికలలో సులువుగా విజయం సాధించాలని భావించి ఆ పనికి దిగారు. ఎన్ని విమర్శలు వచ్చినా జగన్ ఆ విషయంలో మాత్రం వెనక్కు తగ్గలేదు. అలాగే చంద్రబాబు 2014లో మొదలు పెట్టిన అనేక అభివృద్ధి పనులను తాను అధికారంలోకి రాగానే నిలిపేశారు. రాజధాని అమరావతి నిర్మాణాన్ని పూర్తిగా నిలిపేశారు. అమర్ రాజా వంటి కంపెనీలపై దాడులు చేశారు. పలు కంపెనీలు వెనక్కు పంపేలా చేశారు. ఎందుకంటే జగన్ ప్రాధాన్యతలు వేరు. ఆయన పూర్తిగా సంక్షేమంపైనే ఆధారపడి పాలన ఐదేళ్ల పాటు సాగించారు. తనకంటూ ఒక ప్రత్యేక ఓటు బ్యాంకు ఏర్పాటవుతుందని, తద్వారా తన గెలుపు మరోసారి సాధ్యమవుతుందని భావించారు. అందుకే ఆయన సంక్షేమ పథకాలకు దాదాపు ఐదున్నర లక్షల కోట్ల రూపాయలు లబ్దిదారులకు అందచేశారు. అప్పులు తెచ్చి మరీ సంక్షేమాన్ని అమలు చేయడానికి జగన్ ఏమాత్రం వెనకాడలేదు.. ఇక చంద్రబాబు అధికారంలోకి వచ్చీ రాగానే తన ప్రయారిటీ ఇదీ అని చెప్పకనే చెప్పారు. అమరావతి, పోలవరం నిర్మాణం తొలి ప్రాధాన్యత అని ఆయన చెప్పారు. అలాగే వాటికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. కానీ సంక్షేమానికి తన వద్ద డబ్బుల్లేవంటున్నారు. ఈయన ప్రాధాన్యతలు ఇవీ. జగన్ పెట్టిన పలు సంక్షేమ పథకాలకు పేరు మార్చారు. అంతే కాదు ఆరోగ్య శ్రీ వంటి పథకాలను కూడా ఎత్తివేయడానికి బీమా పథకాన్ని తెచ్చే యోచనను చంద్రబాబు చేశారు. అయితే ఎన్నికలకు ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చంద్రబాబుకు తెలియదా? అంటే అంతా తెలుసు. కానీ గెలుపు కోసం అలివికాని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం తానేమీ చేయలేనని అర్థం చేసుకోవాలంటూ జనాన్ని కోరుతున్నారు. జనం మాత్రం మొన్నటి వరకూ తమ బ్యాంకు ఖాతాల్లో ఏదో ఒక పథకం ద్వారా ప్రభుత్వం నుంచి డబ్బులు పడేవి. అయితే గత ఏడు నెలలుగా అవి అందడం లేదు. సహజంగా ఒకవర్గం ప్రజల్లో ఇది అసంతృప్తి ఎక్కువగానే ఉంది. వారంతా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేసే వారే. కానీ ఎక్కువ మంది చంద్రబాబు ఆలోచనను కూడా సమర్థిస్తున్నారు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తే ఎలా? రాష్ట్రం ఇక ఎప్పుడు డెవలెప్ అవుతుంది? తమ తర్వాత తరం ఇబ్బందులు పడాల్సి వస్తుందోనన్న ఆందోళన ఎక్కువ మంది ప్రజల్లో ఉందని కూడా అంతే నిజం. అందుకే ఏపీలో ప్రభుత్వం మారినా ఒకరి పాలనపై మరొకరు సాకులు చెప్పుకుంటారు. వారిపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తారు. ఇది ఫిక్స్.. ఇందులో ఏమాత్రం మార్పు ఉండదు. ఎన్నికలకు ముందు ఒకరీతిలో.. ఎన్నికల తర్వాత మరొక తీరులో వ్యవహరించడం ఏపీ పొలిటికల్ లీడర్స్ అందరికీ వెన్నతో పెట్టిన విద్య. మధ్యలో మాత్రం మోసపోయేది జనం మాత్రమేనన్న విశ్లేషణలు వినపడుతున్నాయి.

## చలి పండుగకు అంతా సిద్ధం

విశాఖపట్టణం, జనవరి 29,అరకు వెళ్లే వారికి సూపర్ న్యూస్.. ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చలికాలంలో మంచు దుప్పటి కప్పుకున్న ప్రకృతి అందాలను చూడ్డానికి తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాకుండా పొరుగున ఉన్న రాష్ట్రాల నుంచి కూడా అరకు లోయకు సందర్శకులు తరలివస్తుంటారు. శీతాకాలంలో అరకు లోయ అందాలను చూసి మైమరిచిపోతుంటారు. అలాంటి సందర్శకుల ఆనందాన్ని రెట్టింపు చేసేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల తర్వాత మళ్లీ అరకు ఉత్సవ్ నిర్వహిస్తోంది. అరకు ఉత్సవ్ 2025 పేరిట ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.జనవరి 31 నుంచి మూడు రోజుల పాటు అరకు ఉత్సవ్ నిర్వహణకు అధికారులు సిద్ధమయ్యారు. తాజాగా అరకు ఉత్సవ్ నిర్వహణకు కోటి రూపాయలు కేటాయిస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అరకు చలి పండుగకు కోటి రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అరకు ఉత్సవ్‌తో పాటుగా ఫ్లెమింగ్ ఫెస్టివల్‌కు కూడా కోటి రూపాయలు మంజూరు చేశారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 వరకూ అరకు చలి పండుగ జరుగుతుంది. అరకు ఉత్సవ్ కోసం అధికారులు ఇప్పటికే కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగానే అల్లూరి జిల్లా కలెక్టర్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించారు. అరకు ఉత్సవ్ చూడటానికి పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు 2020 ఫిబ్రవరిలో ఆఖరిసారిగా అరకు ఉత్సవ్ నిర్వహించారు. ఆ కార్యక్రమం సూపర్ హిట్టైందని అధికారులు చెప్తున్నారు.. అయితే ఆ తర్వాతి కాలంలో ప్రభుత్వం దీనిపై దృష్టి సారించలేదు. తాజాగా గత అరకు ఉత్సవ్‌ని నిర్ణయించాలని.. ఈ కార్యక్రమం ద్వారా గిరిజన సంస్కృతిని చాటి చెప్పాలని అల్లూరి జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. ప్రభుత్వం అనుమతించింది. ఇక అరకు ఉత్సవ్ ప్రారంభానికి గుర్తుగా జనవరి 31 ఉదయం మారథాన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.అరకు ఉత్సవ్‌లో భాగంగా జనవరి 31న పద్మాపురం గార్డెన్స్‌లో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జానపద కళాకారులతో కార్నివాల్, ఫ్లవర్ షోను ఏర్పాటు చేశారు. అరకు కాఫీ, గిరిజనులు తయారు చేసిన హస్తకళా రూపాలతో స్టాళ్లు, వన్ ధాన్, ఫుడ్ స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రెండో రోజు 20 కి.మీ సైక్లింగ్, పాఠశాల విద్యార్థులకు పోటీలు, ఫ్యాషన్ షో, టాలెంట్ షో నిర్వహించనున్నారు. అరకు ఉత్సవ్ నేపథ్యంలో అరకు ప్రాంతంలోని అన్ని టూరిజం హాట్‌స్పాట్‌ల వద్ద 'నో ప్లాస్టిక్ జోన్' ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. సందర్శకులు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబు సాఫ్ట్ కార్నర్ పై గుస్సా..

ఏలూరు, జనవరి 29,వైసీపీ ప్రభుత్వంలో బాధితులుగా ఉన్న వారి విషయంలో చంద్రబాబు సానుకూల ధృక్పదంతోనే ఉన్నారు.. వారిలో కొందరికి నామినేటెడ్ పదవులు కూడా కట్టబెడుతున్నారు.. అయితే పార్టీ కేడర్ని ఇబ్బందులకు గురి చేసిన వారి విషయంలోనూ సాఫ్ట్ కార్నర్ చూపించడం సొంత పార్టీ నేతలకు మింగుడు పడటం లేదంట. దాంతో వారి విషయంలో కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అన్న ఒత్తిడి పెంచేస్తున్నారంట.వైసీపీ ప్రభుత్వంలో మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయం ధ్వంసం, చంద్రబాబు నివాసంపై దాడి వంటి దౌర్జన్యాలు ఎన్నో జరిగాయి. అప్పటి నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణం రాజుని వైసీపీ సర్కారు తీవ్రంగా వేధించిందన్న ఆరోపణలున్నాయి. గతంలో వైసీపీ ప్రభుత్వంపై పోరాటం చేసి సీఐడీ కస్టడీలో టార్చర్ అనుభవించిన ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పట్లో తనపై దాడి చేసిన వారిపై కేసు పెట్టారు. అయితే ఈ కేసులో ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులు పీవీ సునీల్ కుమార్, పీఎస్సార్ ఆంజనేయుల్ని ఏ1, ఏ2లుగా చేర్చిన ప్రభుత్వం ఇప్పటివరకూ వారిని అరెస్టు చేయలేదు. అలాగే విచారణకు సైతం పిలవడం లేదు. ఈ వ్యవహారాన్ని జీర్ణించుకోలేకపోతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తనకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందంటూ పరోక్షంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు.ఐపీఎస్ అధికారులు పీవీ సునీల్ కుమార్, పీఎస్సార్ ఆంజనేయుల్ని ఎందుకు సస్పెండ్ కూడా చేయడం లేదో ప్రశ్నించాల్సిన వారిని త్వరలోనే ప్రశిస్తానంటూ రఘురామ టీజర్ రిలీజ్ చేశారు. దీంతో చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు కచ్చితంగా వారిపై ఏదో ఒక చర్య తీసుకోవాల్సిన పరిస్దితి ఎదురవుతోంది. తాజాగా ఇదే కేసులో రఘురామ గుండెలపై కూర్చుని టార్చర్ చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న కామేపల్లి తులసిబాబును పోలీసులు అరెస్టు చేశారు. జైల్లో తులసిబాబు ఐడెంటిఫికేషన్ పెరేడ్‌కు వెళ్లిన ఆర్ఆర్ఆర్ అతన్ని గుర్తుపట్టి వచ్చారు. దీంతో మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి కోర్టు అప్పగించింది.అయితే ఈ కామేపల్లి తులసిబాబు టీడీపీ గుడివాడ ఎమ్మెల్యే అయిన వెనిగండ్ల రాము ప్రధాన అనుచరుడంటారు. దీంతో టీడీపీ తులసిబాబు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఆర్ఆర్ఆర్‌పై దాడి చేసిన నిందితుడిని ఇంకా పార్టీలో ఉంచడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీంతో పార్టీలోనూ అంతర్గతంగా ఎమ్మెల్యేనా, డిప్యూటీ స్పీకరా తేల్చుకోవాల్సిన పరిస్దితి ఏర్పడింది. వెనిగండ్ల రాము ఎన్నారై. ఆయనకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్నితో పాటు పార్టీలో బలమైన నేతల అండ ఉందంట. అందుకే ఈ కేసుకు సంబంధించి చర్యల విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోందంటున్నారు.అయితే తన యువగళం పాదయాత్రలో రెడ్ బుక్ ప్రకటన చేసిన టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్.. రెడ్‌బుక్‌లో నోట్ అయిన వారిని ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తి లేదంటున్నారు. విదేశాల్లో కూడా అదే చెప్పుకొస్తున్నారు. గత ప్రభుత్వం అక్రమాలపై ఒక్కసారిగా విచారణలు జరిపి చర్యలు తీసుకోవాలంటే లా అండ్ ఆర్డర్ పోలీసులు సరిపోరని, కాలక్రమేణా అందరిపై చర్యలుంటాయని స్పష్టం చేస్తున్నారు.ఒక వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్‌లు అదే విషయాన్ని పదేపదే విషయాన్ని చెప్తున్నప్పటికీ.. ప్రభుత్వం ఏర్పడి నెలలు గడిచిపోతున్నా చర్యలు ఎప్పుడు తీసుకుంటారని కూటమి శ్రేణులు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. మరి ఆ కన్ఫ్యూజన్‌కి కూటమి పెద్దలు ఎప్పుడు తెర దించుతారో అని మిత్రపక్షాల కేడర్ ఉత్కంఠగా ఎదురుచూస్తుంది.

## చంద్రబాబు వర్సెస్ జగన్

విజయవాడ, జనవరి 29, (న్యూస్ పల్స్)రాష్ట్ర ప్రభుత్వం పై ముప్పేట విమర్శలు ప్రారంభమయ్యాయి. సంక్షేమ పథకాలు అమలు చేయలేమన్న చంద్రబాబు ప్రకటన ప్రకంపనలు రేపుతోంది.ఏపీలో చంద్రబాబు సర్కార్ పై తిరుగుబాటు ప్రారంభమైంది. అయితే అది ప్రజల నుంచి నేరుగా కాదు. ఇన్నాళ్లు మౌనంగా ఉన్న చాలామంది నేతలు ఇప్పుడు బయటకు వచ్చి విమర్శలు చేయడం ప్రారంభించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని.. సంక్షేమ పథకాలు అమలు చేయడం కష్టమని చంద్రబాబు వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. దీనిపై వైసీపీ ఓ రేంజ్ లో విరుచుకుపడుతోంది. మాజీ మంత్రి అంబటి రాంబాబు అయితే..' సంపద సృష్టి లేదు.. సంపంగి పువ్వు లేదు' అంటూ సెటైరికల్ గా మాట్లాడారు. మరోవైపు టీటీడీ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి అయితే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు తల్లికి వందనం కాదు.. తద్దినం పెట్టేసారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.తాజాగా అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్ చంద్రబాబును తగులుకున్నారు. అధికారంలోకి రావడానికి దొంగ హామీలు ఇవ్వడం అనేది చంద్రబాబుకు పరిపాటేనని చెప్పుకొచ్చారు. సంపూర్ణ రైతు రుణమాఫీ అనే ఒకే ఒక్క కారణంతో 2014 ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. అటు తరువాత దానిని ఎలా ఎగ్గొట్టాడో అందరికీ తెలిసిన విషయమేనని చెప్పుకొచ్చారు. 2014 నుంచి 2019 మధ్యకాలంలో చంద్రబాబు అట్టర్ ఫ్లాప్ అయ్యాడని విమర్శించారు. ప్రత్యేక హోదా సాధించలేకపోయారని.. విశాఖ ఉక్కును కాపాడలేకపోయారని ధ్వజమెత్తారు. అందుకే 2019లో ప్రజలు చంద్రబాబును అతి దారుణంగా ఓడించారని పేర్కొన్నారు. ఓడిపోయిన చంద్రబాబు ఖాళీ బడ్జెట్ తో పాటు ఖాళీ ఖజానాను అప్పటి ముఖ్యమంత్రి జగన్ కు అప్పగించలేదా అని ప్రశ్నించారు.రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న జగన్ సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు హర్ష కుమార్. ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయేంతవరకు అమలు చేస్తూనే ఉన్నారని.. తొలిసారి సీఎం అయినా గానీ.. ఖజానా ఖాళీగా ఉన్నా గానీ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని జగన్ అమలు చేసి చూపించారని హర్షకుమార్ చెప్పుకొచ్చారు. 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని పేరు చెప్పుకునే చంద్రబాబు.. సంక్షేమ పథకాలను అమలు చేయలేనంటూ చేతులెత్తేయడం తగునా అంటూ నిలదీశారు. ఈ విషయంలో చంద్రబాబు మంచి అడ్మినిస్ట్రేటరా? లేక జగన్ మంచి అడ్మినిస్ట్రేటరా? అంటూ ప్రశ్నించారు జీవీ హర్ష కుమార్.అయితే ఒకేసారి హర్ష కుమార్ చంద్రబాబు పై విరుచుకు పడడం విశేషం. చంద్రబాబు ఒక స్ట్రాటజీ ప్రకారం సంక్షేమ పథకాల విషయంలో అమలు చేశారని తెలుస్తోంది. కానీ తటస్థంగా ఉండే నాయకులు సైతం ఇప్పుడు ముందుకు వచ్చి చంద్రబాబుపై విమర్శలు చేస్తుండడం విశేషం. రాష్ట్ర విభజన తర్వాత హర్షకుమార్ సైలెంట్ గా ఉన్నారు. అయితే ఇటీవల జగన్ కు సానుకూలంగా మాట్లాడుతున్నారు. ఈ ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీలో చేరతారని కూడా ప్రచారం నడిచింది. కానీ ఆయనను అప్పట్లో అడ్డుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు జగన్ కు జీవి హర్ష కుమార్ దగ్గరవుతున్నట్లు టాక్ నడుస్తోంది. ఈ తరుణంలో హర్ష కుమార్ చంద్రబాబు పై హాట్ కామెంట్స్ చేయడం విశేషం.




## మార్చి నుంచి జనాల్లో జగన్

గుంటూరు, జనవరి 29, సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీలో ఒక రకమైన నైరాశ్యం కొనసాగుతోంది. ఇటువంటి తరుణంలో జగన్ జనాల్లోకి వస్తున్నారు. ఆయనతో పాటే మరికొందరు నాయకులు యాక్టివ్ అవుతారని తెలుస్తోంది.వైసీపీ స్వరం పెంచుతోంది. పార్టీ నుంచి పెద్ద ఎత్తున నేతలు బయటకు వెళ్తున్న వేళ.. ఉన్నవారితో రాజకీయం చేయాలని జగన్ భావిస్తున్నారు. అందుకే వీలైనంతవరకు నేతలను క్రియాశీలకం చేస్తున్నారు. తన వెంట ఉండే వారికి తప్పకుండా ప్రాధాన్యం ఇస్తానని చెబుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత చాలామంది సైలెంట్ అయ్యారు. కొందరు అజ్ఞాతంలోకి కూడా వెళ్లిపోయారు. మరికొందరైతే సొంత వ్యాపారాలు చూసుకుంటున్నారు. కొందరు ముఖ్య నాయకులు సొంత నియోజకవర్గాల మొఖం కూడా చూడడం లేదు. ఈ తరుణంలో జగన్ జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు. ప్రస్తుతం ఆయన విదేశాల్లో ఉన్నారు. వచ్చిన వెంటనే ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో వారానికి రెండు రోజులపాటు ఉండనున్నారు. అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకోనున్నారు.పార్టీలో నెంబర్ 2 గా ఎదిగిన విజయసాయిరెడ్డి లాంటి నేతలు వెళ్లిపోయిన తర్వాత వైసీపీ శ్రేణుల్లో ఒక రకమైన కలవరం కనిపిస్తోంది. అయితే ఈ విషయంలో వైసీపీ నేతలకు ఫుల్ క్లారిటీ ఇవ్వాలని భావిస్తున్నారు జగన్. పార్టీలో యాక్టివ్ అవ్వండి.. లేకుంటే మీ ప్లేస్ లో కొత్త నాయకులకు బాధ్యతలు అప్పగిస్తామని హెచ్చరిస్తున్నారు. తాను జిల్లాల పర్యటనకు వచ్చేలోగా.. నియోజకవర్గాల్లో క్రియాశీలకం కావాలని సూచిస్తున్నారు. మార్చి నెల నాటికి మొత్తం మాజీ మంత్రులంతా యాక్టివ్ అయ్యేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం.వైసీపీ ఫైర్ బ్రాండ్లలో చాలామంది ఉన్నారు. కొడాలి నాని అనిల్ కుమార్ యాదవ్, పేర్ని నాని, జోగి రమేష్, రోజా లాంటి నేతలు పెద్దగా కనిపించడం లేదు. అనిల్ కుమార్ యాదవ్ జాడలేదు. కొడాలి నాని అయితే నియోజకవర్గానికి రావడం మానేశారు. ఇటువంటి నేతలంతా మార్చి నుంచి యాక్టివ్ అవుతారని తెలుస్తోంది. ఇప్పటికే వైసీపీ కార్యాలయం నుంచి వీరికి సమాచారం వెళ్లిందట. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకపోతే.. మీ స్థానంలో వేరే నేతలు వస్తారని అల్టిమేటం ఇచ్చినట్లు సమాచారం. దీంతో చాలామంది నేతలు తిరిగి నియోజకవర్గాల్లోకి వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.ఇంకోవైపు వైసీపీ నేతలు విమర్శల డోసు పెంచారు. కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేసుకుంటున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని.. పథకాలు అమలు చేయలేమని చంద్రబాబు తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే.

## ఒంటరైన నందిగం...

గుంటూరు, జనవరి 29, వైసీపీ అధికారంలో ఉన్నంత కాలం ఆ నాయకుడి హవా మామూలుగా ఉండేది కాదు. పేరుకి ఎంపీనే అయినప్పటికీ తనదైన దూకుడుతో యావత్తు రాష్ట్రంలో ఫోకస్ అయ్యారు. సామాజిక వర్గం లెక్కలతో జగన్ కూడా ఆయనకు అంతే ప్రాధాన్యత ఇవ్వడంతో సదరు నేత ఆగడాలకు అడ్డు అదుపూ లేకుండా పోయింది. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆయనకు జగన్ అపాయింట్‌మెంట్ దొరికేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.. అప్పట్లో ఆయన దెబ్బకి స్థానిక ఎమ్మెల్యే కూడా బెంబేలెత్తిపోయారంట. వైసీపీలో అంత కీలకంగా వెలుగొందిన ఆయన ఇప్పుడు ఒంటరి అయ్యారు. లెటజ్ వాచ్‌ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన నందిగామ సురేష్ 2019లో వీచిన వైసీపీ గాలిలో ఎంపీగా విజయం సాధించారు.. వైసీపీలో సామాన్య కర్యకర్తగా ఎంట్రీ ఇచ్చిన నందిగం సురేశ్? కూటమి అధికారంలో ఉన్నప్పుడు అమరావతి ప్రాంతంలో అధికార పక్షనాయకులు పంట పొలాలను తగులబెట్టి జగన్ దృష్టిలో పడ్డారు. దాంతో జగన్ బాపట్ల ఎస్సీ సెగ్మెంట్ నుంచి సురేష్‌బాబును జగన్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. ఆ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి మాల్యాద్రి శ్రీరాం పై 16, 065 ఓట్ల మెజారిటీతో గెలిచి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారు.ఎలాంటి పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్ లేకపోయినా.. పెద్దగా ఆర్థిక స్థోమత లేకపోయినా జగన్ ఆయనకి టికెట్ ప్రకటించడం అప్పట్లో రాజకీయంగా పెద్ద చర్చకు దారితీసింది. అయితే ఆయన బాపట్ల ఎంపీగా గెలిచినా ఆయన ఎప్పుడూ కూడా గుంటూరు పార్లమెంటు నియోజకవర్గంలోని తాడికొండ నియోజకవర్గం నుంచే రాజకీయ నడిపారు. నందిగం సురేష్ స్వగ్రామం తాడికొండ సెగ్మెంట్లో ఉండటంతో ఆయన వ్యవహారాలన్నీ అక్కడి నుంచే నడిపించారు. ఆ క్రమంలో అప్పటి తాడికొండ వైసీపీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవితో ఆయనకు ఎప్పుడూ గొడవలు జరుగుతూనే ఉండేవి.ఆ ఇద్దరి పంచాయతీల్లో వైసీపీ అధిష్టానం ఎప్పుడూ నందిగం సురేష్‌కు బాసటగా నిలిచిందన్న ప్రచారం ఉంది. ఎమ్మెల్యేని ఎప్పటికప్పుడు బుజ్జగిస్తూ నందిగామ సురేష్ కి పార్టీ అధిష్టానం ఫుల్ సపోర్ట్ చేసిందంటారు. దానికి కారణం నందిగం సురేశ్ ప్రదర్శించే దూకుడే.. ముఖ్యమంత్రిగా జాగన్ ఏ పిలుపు ఇచ్చినా సురేష్ ముందుండేవారు. టీడీపీ కేంద్ర కార్యాలయానికి సంబంధించినటువంటి దాడి కేసులోనూ నందిగామ సురేష్ కీలకంగా ఉన్నారు. అమరావతి రాజధాని ఉద్యమాన్ని అణగదొక్కి, జగన్ గుడ్‌లుక్స్‌లో పడటానికి ఆయన చేయని ప్రయత్నం లేదంటారు.తాడికొండ నియోజకవర్గం



తుళ్లూరు పరిధిలో ఆయన ఒక స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నారు ఆయన ఇంటితోపాటు అక్కడ కొన్ని స్థలాలను అక్రమంగా అక్రమించి ఒక ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేసే వరకు ఆయన దౌర్జన్యాలు సాగాయి. అమరావతి ఉద్యమంలో ఎవరైతే కీలకంగా మారుతున్నారో వారిపై నిఘా పెట్టి.. వారికి సంబంధించినటువంటి ఇన్ఫర్మేషన్‌లన్నీ అధిష్టానానికి నందిగామ సురేష్ చేరవేసే వారంట. వైసీపీ ఎమ్మెల్సీ, రౌడీ షీటర్ అప్పి రెడ్డి ఏం చెప్తే అది చేసేవారంట. అప్పిరెడ్డికి ప్రధాన అనుచరుడు టిడిపి కేంద్ర కార్యాలయం దాడిలో మొదటి ముద్దాయిగా ఉన్న పానుగంటి చైతన్య ఎప్పుడు కూడా నందిగామ సురేష్‌తోనే ఉంటూ పంచాయతీలు చేసేవారంట.వైసీపీ హయాంలో ప్రతిపక్ష నేతలపై కూడా అనేకసార్లు దూకుడు ప్రదర్శించారాయన. టీడీపీ కేంద్ర కార్యాలయం పడి దాడి కేసులో నందిగామ సురేష్ ని అరెస్టు చేశాక ఆయనకి బెయిల్ వచ్చింది. అయితే 2020 డిసెంబర్‌లో రెండు సామాజిక వర్గాల మధ్య గొడవలు జరగడం.. ఒకరిపై మరొకరు రాళ్లు రువ్వుకున్న ఘటనలో మరియమ్మ అనే మహిళ మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా అప్పట్లో తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అయితే, ఈ కేసులో మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను 78వ నిందితుడిగా తుళ్లూరు పోలీసులు చేర్చారు. ఆ కేసుకు సంబంధించి ప్రస్తుతం నందిగామ సురేష్ డిమాండ్ ఖైదీగా ఉన్నారు.ఇదే కాకుండా రాజధాని అమరావతి ప్రాంతంలో పర్యటన చేస్తున్న సమయంలో ప్రస్తుత ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పై దాడి చేసిన కేసులో నందిగామ సురేష్ పై కేసు నమోదు అయింది.. అయితే వరుస కేసులతో నందిగామ సురేష్ అల్లాడుతున్నారు. ప్రస్తుతం ఆ కేసులకు సంబంధించి ఆయన భార్య మాత్రమే బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు .. పార్టీకి సంబంధించిన పెద్దలు ఎవరు కూడా నందిగామ సురేష్ కేసుల విషయంలో పెద్దగా ఇంట్రెస్ట్ గా చూపిస్తున్న పరిస్థితి కనిపించడం లేదు. పార్టీ నాయకులకు, కేడర్‌కు అండగా నిలుస్తామంటూ ఓటమి తర్వాత జగన్ జైలుకెళ్లి సురేష్‌ని పరామర్శించి వచ్చారు. అయితే తర్వాత పట్టించుకోవడం మానేశారంటవైసీపీ కీలక నేతలు ఎవరూ కూడా నందిగామ సురేష్‌ని పలకరించిన పాపాన పోవడం లేదంట. వారి కుటుంబానికి ధైర్యం చెపుతున్న పరిస్థులు ఎక్కడా కనిపించడం లేదు.. స్వయంగా నందిగామ సురేష్ భార్య తన కుటుంబానికి ఎవరూ అండగా నిలవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అధికారంలో ఉన్నప్పుడు ఆయన సొంత పార్టీ ఎమ్మెల్యేని ఇబ్బంది పెట్టడం, అధికారులను బెదిరించడం, ఇక అమరావతి రైతులపై అనుచితంగా ప్రవర్తించడం వంటివన్నీ ఇప్పుడు చుట్టుకుని.. ప్రస్తుతం ఆయన్ని పట్టించుకునే వారే లేకుండా పోయారంట.

## రేపు నగరపాలక సర్వసభ్య సమావేశాలు




విభారే న్యూస్. కర్నూలు ప్రతినిధి. కర్నూలు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశాలు గురువారం నిర్వహించను న్నట్టు కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక ఎస్బిఐ కాలనీలోని కౌన్సిల్ హాలులో ఉదయం 11 గంటలకు బడ్జెట్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం 12 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించి, 9 అజెండాలపై పాలకవర్గ సభ్యులు చర్చించనున్నారని కమిషనర్ వెల్లడించారు. నగర మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్, ఎంపిలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి,బొగ్గుల దస్తగిరి, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు హాజరు అవుతారని తెలిపారు.

## అమావాస్య సందర్భంగా శ్రీ జమ్ములమ్మ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు..



విభారే న్యూస్ జనవరి 29 ఎమ్మిగనూరు..స్థానిక సొగ నూరు రోడ్డులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ దేవి ఆలయం లో అమావాస్యను పురస్కరించు కొని అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను నిర్వహించి అలంకరణనుగావించారు. భక్తు లు విరివిగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు.

## నేడు మాఘ శుద్ధ పాడ్యమి నుండి మాఘ శుద్ధ దశమి వరకు శ్రీ రాజ శ్యామల నవరాత్రులు...

విభారే న్యూస్ జనవరి 29 కర్నూలు జిల్లా ప్రతినిధి.. .30.01.2025 మాఘశుద్ధ పాడ్యమి గురువారం నుండి 07.02.2025 మాఘశుద్ధ దశమి శుక్రవారం పర్యంతము శ్రీ కర్నూలు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ మహా గౌరీ అమ్మవారికి శ్రీవిద్య సంప్రదాయానుసారం శ్రీ రాజశ్యామల నవరాత్రులు ( గుప్తనవరాత్రులు ) నిర్వహించబడును. ప్రతి రోజు శ్రీ రాజశ్యామల మూల మంత్ర అనుష్టానము,అభిషేకం, శ్రీ రాజశ్యామల సహస్ర నామ, శ్రీ లలితా సహస్రనామ అర్చనలు, జరుగును. శ్రీ లలితా మహాత్రిపుర సుందరి దేవి యొక్క ప్రధాన మంత్రణియైన శ్రీ రాజశ్యామలా దేవి గొప్ప సంమ్మోహన శక్తి ఈ అమ్మ అనుగ్రహం వలన ఉ న్నత పదవీ, ఉద్యోగ, విద్యా, వ్యాపార, లాభాలు పొందవచ్చును. సకల దాంపత్య,శతృ, రుణ, రోగ, బాధలు, తొలగి ఆయురారోగ్య, ఐశ్వర్యములు సిద్ధించును. 07-02-2025 శుక్రవారం శ్రీ రాజశ్యామల నవరాత్రుల ముగింపు సందర్భంగా నవగ్రహ, లక్ష్మీగణపతి, అంగ, ఉపాంగ,ప్రత్యంగ దేవతా సహిత శ్రీ రాజశ్యామల మూలమంత్ర హోమ సహిత రాజశ్యామల సహస్రనామ హోమము నిర్వహించబడును. గమనిక :- 07-02-2025న ఉదయం 10:00 గంటలకు హోమం, ప్రారంభమగును అనంతరం ప్రధాన పూర్ణాహుతి జరుగును. 8-02-2025 శనివారము రాజ శ్యామల నవరాత్రుల ముగింపు సందర్భంగా అమ్మవారి కలశోద్వాసన అనంతరం అష్టోత్తర శత, కలశాభిషేకం జరుగును. (ఉదయం 10 గంట లకు)కుంకుమార్చన సంకల్పం 9 రోజులకు:-300/- శ్రీ రాజ శ్యామల హోమం ప్రధానంగా -4000/- హోమ సంకల్పం-116/-సంప్రదించవలసిన నెంబరు డి లక్ష్మీనరసిం హాశర్మ.. 80087740 86దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు. .8896123777ల్యాండ్ ఫోన్ నెంబరు.. 08518-234388

# ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేయరాదు

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు





విభారే న్యూస్. కర్నూలు నగరంలో ఖాళీగా ఉన్న స్థలాల్లో వ్యర్థాలను వేయొద్దని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ప్రజలను కోరారు. బుధవారం కొండారెడ్డి బురుజు సమీపంలోని పూల బజార్ వెనుక ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. అక్కడ అనేక వ్యర్థాలు ఉండటంతో, వెంటనే వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయాలని కమిషనర్ ఆదేశిం చారు. అనంతరం అన్న క్యాంటీన్‌ను సందర్శించి, ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు. అదేవిధంగా ధర్మపేట, పాత ఎస్బిఐ బ్యాంకు కూడలి, కోట్ల కూడలి ప్రాంతా ల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ వేస్తే, పరిసరాల ప్రజలు రోగాల బారిన పడతారని, కావున తప్పనిసరిగా వ్యర్థాలను నగరపాలక వాహనాలకే ఇవ్వాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారులు మునిస్వామి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లే బిడ్జి సైడ్ వాల్ కూలింది

### మున్సిపల్ ఛైర్పర్సన్ మాభూన్నిసా

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29-మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే సలీంనగర్లో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి వాల్ కూలిందని మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసా పేర్కొన్నారు. ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు ప్రక్కన డ్రైనేజ్ కోసం మట్టిని త్రవ్వడంతో సైడ్ వాల్ కూలిపోయిందన్నారు. దీనికి కారణం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా జరిగిందన్నారు. బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా అధికారులతో కలిసి పరిశీలించారు. మా తప్పిదం వల్లే బ్రిజ్ సైడ్ వాల్ కూలిపోయిందని అధికారులు అన్నారని ఆమె చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా తెలుగుదేశం నాయకులు నిజా నిజాలు తెలుసుకోకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై మరియు నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ మాబున్నిసా తో కలిసి ఎమ్ ఈ గురప్పయాదవ్. డీఈ రసూల్. ఎఇలు. వైసీపీ నేతలు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత మెగా వైద్య శిబిరం, డిటిసి ఎస్ శాంత కుమారి,









విభారే న్యూస్. కర్నూల్ ప్రతినిధి కర్నూలు నగరం లోని జిల్లా గ్రంథాలయంలో 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ పర్యవేక్షణలో ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ల కె రవీంద్ర కుమార్, ఎస్ నాగరాజ నాయక్, సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్, ఆధ్వర్యంలో బుధవారం జిల్లా గ్రంథాలయంలో డ్రైవర్లకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని మదర్ తెరిసా ఇంటిగ్రేట్ నేషనల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ మరియు మైండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ వారి సహకారంతో మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేజీ గంగాధర్ రెడ్డి, మదర్ తెరిసా సొసైటీ సంస్థ ప్రెసిడెంట్ ఎల్ దౌమని, మెడికవర్ ఆసుపత్రి, శాంతి రామ్ కంటి ఆసుపత్రి, రోజా స్పీచ్ అండ్ హియరింగ్ సెంటర్, వారిచే ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీపీ షుగర్ ఈ సి జి కంటి చెవి మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి మాట్లాడుతూ, జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. డ్రైవర్లు తమ యొక్క ఆరోగ్య స్థితి గతులను దృష్టిలో ఉంచుకొని బీబీ షుగర్ కంటి పరీక్షలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంచుకోవాలని తెలిపారు. ఆరోగ్య పరిస్థితులు చక్కగా ఉండడం వల్ల వారితో ప్రయాణిస్తున్నటువంటి వాహనంలోని ప్రయాణికుల రక్షణ చక్కగా చూసుకుంటూ వాహనం నడపాలని తెలిపారు. గోల్డెన్ అవర్ అంటే ప్రమాదం జరిగినప్పుడు ఒక గంట సమయాన్ని గోల్డెన్ అవర్ అంటారని అన్నారు వాహనం ప్రమాదం జరిగినప్పుడు ప్రధమ చికిత్స చేసి వారిని త్వరితగతిన వైద్యశాలకు తీసుకోని పోవడం వల్ల ప్రాణాలు రక్షించడానికి అవకాశం ఎక్కువగా ఉందని ఆమె పేర్కొన్నారు, ప్రమాదం జరిగినప్పుడు భయపడకుండా క్షతగాత్రులను సరైన సమయంలో వైద్యశాలకు తీసుకెళ్లడం వల్ల మీపై ఎలాంటి కేసులు కేసులు పెట్టడం జరగదని మరియు కోర్టుకు పిలవడం ఉండదన్నారు. కేంద్ర ప్రభుత్వం గుడ్ సమ్మర్టన్ యాక్ట్ కింద తగిన విధంగా గౌరవించడం మరియు ఐదువేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆర్టీవో భరత్ చవాన్, మాట్లాడుతూ డ్రైవర్లు వైద్య పరీక్షలు తప్పనిసరి విధి ఆరు నెలలకు కండిషన్ బట్టి ఆరోగ్యపరీక్షలు చేసుకోవాలని కంటి పరీక్షలు బీపీ షుగర్ తప్పనిసరిగా పరీక్షించుకోవాలి, అలాగే తెల్లవారుజామున రెండు గంటల నుంచి ఫేస్ వాష్ అండ్ మూ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మొఖం కడుక్కొని ప్రయాణం చేయడం వల్ల నిద్ర మత్తు వదిలి రోడ్డు మీద జాగ్రత్తగా నడపడానికి వీలవుతుందని తెలిపారు. అలాగే మంచి అలవాట్లు కలిగి ఉండాలని అన్నారు, వాహనం నడిపేటప్పుడు, సెల్ఫోన్లో మాట్లాడడం వాహనం నడుపుతూ వేరే ఆలోచనలో ఉండకూడదని తెలియజేశారు. కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్, లు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అధిక వేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు ముఖ్యంగా వాహనాదారులు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడవడం ఎంతో ప్రమాదకరమన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహనాల్లో ఉంచుకొని వాహనాలు నడపాలని ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవీంద్ర కుమార్, నాగరాజ నాయక్, సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బాబు కిషోర్ గణేష్ బాబు, డాక్టర్ జైన్, డాక్టర్ అబ్దుల్ రహీం, డాక్టర్ అహ్మద్, డాక్టర్ కౌసర్, మరియు హాస్పటల్ సిబ్బంది, మరియు లారీ యూనియన్ నాయకులు మరియు ఆటో నాయకులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ కేదారనాద స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

### అన్నపురెడ్డి లింగారెడ్డి ఆలయ ప్రెసిడెంట్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29- స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ క్రోది నామ సంవత్సర మాఘ శుద్ధ తదియా ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు ప్రదమ వార్షికోత్సవాలు జరుగు తాయని ఆలయ కమిటీ ప్రెసిడెంట్ అన్నపురెడ్డి లింగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా రైతునగరం గ్రామంలో వేంచేసి ఉ న్న శ్రీ గౌరీ కేదారేశ్వర స్వామి దేవాలయము మహోత్సవంగా శైవాగ మోక్ష విధానంతో దివ్య కళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. 1 వ తేదీ శనివారం ఉదయం గోపూజ, గణపతి పూజ, పుణ్యహావాచనం, పంచగవ్యం, దీక్ష ఋత్విక్ వరుణ, అఖండ స్థాపన, అమ్మవారిని పెళ్లి కుమార్తెను చేయుట, నీరాజన మంత్ర పుష్పములు, సాయంత్రం మృత్సం గ్రహణ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, మూలమంత్ర హోమయులు, ధ్వజారోహణ, ఆలయ బలిహరణ తదుపరి తీర్థ ప్రసాద వితరణ ఉ ంటుందన్నారు. 2 వతేదిన ఆదివారముఉదయం నిత్యపూజా విధి, వాస్తు పూజ, హోమం, రుద్ర పరివార దేవతా హోమం, ప్రాత రౌపాసన, రుద్రాభిషేకం, నిత్య బలి హరణ, నీరాజన మంత్రపుష్పములు,సాయంత్రం 5 గంటల నుంచి సాయమౌపాన హోమములు, నిత్య బలిహరణ, శ్రీ గౌరీ కేదారనాధ స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం , విశేష హారతి తదుపరి తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 3 వ తేదీ సోమవారం ఉ దయం నిత్య పూజ విధి, రుద్రాభిషేకం, రుద్ర, పంచ సూక్త, పరివార దేవత హోమాలు, మహా మంగళ పూర్ణాహుతి, అవ బృథ స్నానం, వసంత సమర్పణ, మహదాశీర్వాచనము అనంతరం అన్నప్రసాధ వితరణ, సాయంత్రం 5 గంటలకు రైతు నగరం గ్రామంలో స్వామి వార్ల ఉ త్సవవిగ్రహాలతో గ్రామో త్సవం జరుగుతుందన్నారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొని స్వామి వార్ల కృపకు పాత్రు లు ఆలయ ప్రెసిడెంట్ కమిటీ సభ్యులు కోరారు .





## ట్రాఫిక్ నియమాలు పై విద్యార్థులకు అవగాహన

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 29-రహదారి భద్రత మాసోస్తవం సందర్భంగా, నంద్యాల పోలీస్ సూపరింటెం డెంట్ అధిరాజ్ సింగ్‌రాణా,ఐపీఎస్మరియుఅసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్,నంద్యాలసబ్-డివిజన్ఎం.జావలిఅల్ఫాన్సో,, వారిసూ చనలతో అవగాహన కార్యాక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా కుమారి ఐశ్వర్య రెడ్డి డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ - శ్రీకాంత్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ - చంద్రబాబు ఎఆర్ అదనపు ఎస్పీ, , మరియు బి. మల్లికార్జున గుప్తా, ట్రాఫిక్ సీఐ , పాల్గొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం,నిర్లక్ష్యడ్రైవింగ్‌కుదూరంగా ఉండడం, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండడం వంటి అంశాలపై ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదాలుజరిగినప్పుడుబాధ్యతగలపౌరుడిగాచేయవలసిన విధులు గురించిఅదనంగా,"గుడ్‌సమారిటన్‌లా"గురించి అవగాహన కల్పిం చి,ప్రమాదస్థలంలోఉన్నవారుబాధితులను సహాయపడేందుకు భయ పడాల్సినఅవసరంలేదనిసూచించారు.అవగాహనా కార్యక్రమం అనంతరం,విద్యార్థులతోపద్మావతినగర్‌ఆర్చ్‌వరకుసామాజిక బాధ్య తనుబలోపేతంచేయడంకొరకుమరియు రహదారిభద్రత కోసం ర్యాలీనిర్వహించారు.రామకృష్ణరెడ్డిడిగ్రీకాలేజ్,నేషనల్ జూని యర్/ డిగ్రీకాలేజ్,జూనియర్‌కాలేజ్,వెంకటేశ్వరజూని యర్‌కాలేజ్,మరియు సిఎంఆర్‌జూనియర్‌కాలేజ్, విద్యార్థులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190